# జనపదం
JANAPADHAM

హైదరాబాద్ | గురువారం 24 అక్టోబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 136 తెలుగు దినపత్రిక




కేరళలోని వయనాడ్ కు జరుగనున్న ఉపఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలిశారు. పార్టీ గెలుపు కోసం ప్రధాన భూమిక పోషించాల్సిన విషయాలపై చర్చించినట్టు తెలుస్తోంది. - జనపదం, న్యూఢిల్లీ



## పని భారాన్ని గుర్తించాలి..



**జనపదం, హైదరాబాద్ సిటీ**

డిజిటల్ సర్వేకు ఒప్పుకోలేదన్న కారణంతో 163 మంది ఏఈవోలను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రైవేటు కంపెనీలు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా డిజిటల్ సర్వే చేయిస్తుంటే, తెలంగాణలో ఏఈవోలపై అదనపు భారాన్ని రుద్దుతూ వేధింపులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో ......(తరువాయి 4లో)

- ఒత్తిడిని తగ్గించాలి..
- ఏఈవోలను సస్పెండ్ చేయడం బాధాకరం..
- మాజీ మంత్రి హరీష్ రావు

### అరెస్ట్ అప్రజాస్వామికం..

- నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ సరికాదు..
- మాజీ మంత్రి హరీష్ రావు

3



## 25న ధర్నాకు తరలిరావాలి..

- మూసీ బాధితుల కోసం పోరాడుతాం..
- ఎంపీ ఈటల రాజేందర్
- మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ పర్యటన..
- బాధితులకు ధైర్యం చెప్పిన నేతలు..

3

# 'కొంప' ముంచుతున్నది..?

**'ఇల్లు' చిచ్చు పెడుతున్నది. పేదోడికి దక్కాల్సిన కొంప పెద్దోళ్ల పట్టింపులకు కూలిపోతున్నది. నియోజకవర్గాల్లో ఇందిరమ్మ కమిటీల మధ్య ఖయ్యం పార్టీకి తలనొప్పిగా మారగా., లబ్ధిదారులకు ఆశానిపాతంగా తయారైంది. అంతా కూర్చుని తేల్చాల్సిన లెక్కల్లో ఒకరికొకరికి పొసగని తీరు అసలుకే మోసంగా మారింది. తన వారికంటే తనవారికి., నా కోటాకు దక్కాలంటే., లేదు నేను చెప్పిన కోటాకు చెందాల్సిందే అని పట్టింపు ధోరణి పార్టీలోని లుకలుకలను స్పష్టంగా బహిర్గతం చేస్తున్నది. ఏ నియోజకవర్గం చూసినా పాత, కొత్త కాంగ్రెస్ మధ్య విభజన రేఖ క్లారిటీగా కనిపిస్తున్నది. పేదవాడికి గూడేమోగానీ ఎమ్మెల్యేలు మొదలు మంత్రుల వరకు, ఎంపీలు మొదలు ఎమ్మెల్సీల వరకు ఎవరికి వారుగా ఐక్యత లేని సమావేశాల్లో తేల్చేది ఏమీ లేదనే అభిప్రాయాన్ని చెప్పకనే చెబుతున్నారు. కాంగ్రెస్ సర్కార్ కలల ప్రాజెక్టు, పేరు చెబితేనే గుర్తొచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్కార్ తీరును ప్రశ్నార్థకం చేసే దుస్థితి దాపురించింది.**



**జనపదం, బ్యూరో**

కాంగ్రెస్ పార్టీని 'కొంపే' ముంచేలా ఉంది. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజాప్రతినిధుల మధ్య ఏర్పడుతున్న అగాధాలు ఉనికికే ప్రమాదాన్ని తెచ్చేలా అనిపిస్తున్నది. నియోజకవర్గానికి నాలుగు వేల ఇండ్లు ఇస్తామని, అదీ ఈ నెలాఖరులోగా ప్రక్రియ మొదలు పెడుతామని మంత్రి పొంగులేటి చెప్పిన మాటలతో లబ్ధిదారులు సంతోషంలో మునిగిపోగా, క్షేత్రస్థాయిలో ఎంపిక చేయాల్సిన ఇందిరమ్మ కమిటీల ఖయ్యం వారి ఆశలను ఆవిరి చేస్తున్నది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా కలిసి ఓ జాబితాగా ఇవ్వాల్సిన ప్రక్రియలో ఎవరి పట్టింపులకు వారు బెట్టు చేస్తుండడంతో మొదటికే మోసం వచ్చేలా తయారైంది.

**ఊరూరా ఇందిరమ్మ కమిటీల ఖయ్యం..**

ఊరూరా బీదవాడికి సొంతగూడు కల్పించడమే తమ పార్టీ అభిమతమని ప్రకటించిన సీఎం అండ్ కో మాటలు ఎంత అట్టహాసంగా అనిపించాయో అదే స్థాయిలో పార్టీకి ఇబ్బందులు తెచ్చేలా మారాయి. ప్రజాపాలనలో ......(తరువాయి 3లో)

## 'ఇందిరమ్మా..' ఇదేందమ్మా..

- ప్రజా పాలనలో 'ఇల్లు' చిచ్చు..
- ఊరూరా ఇందిరమ్మ కమిటీల ఖయ్యం..
- పాత, కొత్త కాంగ్రెస్ డిష్యుం డిష్యుం..
- స్టేషన్ ఘన్ పూర్ లో ఇందిరా వర్సెస్ కడియం
- మానుకోట లో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎంపీ
- భద్రాద్రిలో పొదెం తో తేల్చుకునే పనిలో తెల్లం
- ప్రతి సెగ్మెంట్లోనూ సిగపట్లు...



### క్షమాపణ చెప్పు..

- లేదంటే తీవ్ర యాక్షన్..
- పరువుకు నష్టం కలిగిస్తే ఊరుకునేది లేదు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లీగల్ నోటీస్

4



### ఏం చేస్తారో చూస్తా

- భయపడే ప్రసక్తే లేదు..
- నువ్వేమన్న సుద్ధపూసవా..?
- నీకు నోటీసులు పంపుతా కాచుకో..
- అవమానిస్తూ మాట్లాడితే బదులిచ్చినా
- మాటకు మాట నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా
- కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్

4

### సురేఖ వ్యాఖ్యలతో నలిగిపోయా..

- మంత్రి కొండాపై దాఖలు చేసిన కేసులో నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం
- తనతో పాటు పార్టీకి నష్టమని వివరణ..
- కొన్ని మాటలు నోటితో చెప్పలేనని ఆవేదన..
- దాసోజ్ వాయిస్ కూడా రికార్డు..
- మిగతా సాక్షుల రికార్డు 30న...

4

## భూదాన్ లో మీ పాత్రేంటి..?

### భూముల బదిలీ ఎలా చేశారు..?

- కోట్ల రూపాయలు చేతులు మారాయట
- మీపై ఒత్తిళ్లు ఉన్నాయా.....?
- భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ సీరియస్
- ఐఏఎస్ అధికారి అమయ్ కుమార్ ను ఏడున్నర గంటలు ప్రశ్నించిన ఈడీ



**జనపదం, హైదరాబాద్ బ్యూరో**

భూదాన్ భూముల బదిలీ వ్యవహారంలో ఈడీ విచారణ మొదలైంది. ఈ విచారణకు ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ బుధవారం హాజరయ్యారు. మీడియా కంటపడకుండా ఉదయం ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 50 ఎకరాల భూదాన్ భూములు అన్యాక్రాంతం అయినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ విచారణలో భూదాన్ భూముల భాగోతం బట్టబయలైంది. ఇదే వ్యవహారంలో నాటి ఎమ్మార్వో జ్యోతిపై కేసునమోదు చేశారు. జ్యోతిపై కేసునమోదైన తర్వాత విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. విజిలెన్స్ విచారణ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించి.. ఆ సమయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న అమోయ్ కుమార్‌కి నోటీసులు ఇచ్చారు. నాగారంలోని సర్వే నెంబర్ 181, 182లోని 102.2 ఎకరాలపై వివాదం ఉంది. ఇందులో 50 ఎకరాల భూమి భూదాన్‌కి చెందినదిగా బోర్డ్ వాదిస్తోంది.

**మీరెలా చేశారు..?**

భూ కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ ఈడీ విచారణకు హాజరయ్యారు. భూకేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఐఏఎస్‌కు ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ పనిచేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం న్యాయవాదితో కలిసి అమోయ్ ఈడీ విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ....(తరువాయి 3లో)

## ఎలా కనిపిస్తున్నాం..?



**జనపదం, హైదరాబాద్ బ్యూరో :**

ఎందుకీ పదవి., ఎవరి కోసం ఈ పని. అసలు మిమ్మల్ని ఎవరు అడిగారు., ఎందుకోసం మమ్మల్ని బక్రాలను చేసి ఆడుకుంటున్నారు. నాలుక గీసుకోవడానికి కూడా పనికి రాని బాధ్యత అప్పగించి ఏదో ఇచ్చినట్టుగా ఫోజులు కొట్టాల్సిన అవసరం లేదు. అసలు మేమేంది.., మాస్థాయేంటి..? మీరు ఇచ్చినట్టుగా భావిస్తున్న పదవి స్థాయేంటి..? మరీ అంత చిల్లరగా కనిపిస్తున్నామా..? ......(తరువాయి 3లో)

- ఏమీ వద్దురా నాయనా..?
- పదవొద్దు.. పాడొద్దు..
- అది ఉండెందుకు.. లేకెందుకు..?
- అలుగుతున్న కమిషన్ సభ్యులు..
- ప్రాధాన్యం లేని పోస్టులతో ఒరిగేదేమంటూ అసహనం..



### అంబుజా మా దగ్గరొద్దు..

- సిమెంట్ ఫ్యాక్టరీ వద్దొని స్థానికుల ఆందోళన..
- ఆలోచన విరమించుకోండి..
- అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో నిరసన వ్యక్తం చేసిన ప్రజలు

2

### చార్జీల పెంపుపై బహిరంగ విచారణ..

- పేద, మధ్య తరగతి గృహ వినియోగదారులపై భారం పడదన్న అధికారులు
- నెలకు 300 యూనిట్లకు పైగా వినియోగించే వారి ఫిక్సెడ్ చార్జీలపై స్వల్ప పెంపు
- చార్జీల పెంపు వద్దే వద్దన్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్

4

## ఫిరాయింపులకు వ్యతిరేకిని..

- నా భవితవ్యం ప్రశ్నార్థకం..
- లొసుగులతోనే ఫిరాయింపులు..
- కాంగ్రెస్ పార్టీ సొంత ఇల్లు లాంటిది
- ప్రస్తుత పరిణామాలపైనే అసంతృప్తి...
- ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి


2



### హత్యా రాజకీయాలు సరికాదు..

- హతుడు గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- జీవన్ రెడ్డితో మాట్లాడతా
- గౌరవాన్ని కాపాడుతాం
- మంత్రి శ్రీధర్ బాబు

## మళ్లీ నీళ్లు నమిలిన ఇంజినీర్లు




- మెయింటెనెన్స్ సిబ్బంది ఉన్నారా..?
- కాళేశ్వరంలో ఒక్క నిబంధన పాటించలేదు
- ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకంగా సిబ్బంది లేరు
- పరిశీలించకుండానే మేడిగడ్డపై సర్టిఫికెట్ ఎలా ఇస్తారు
- ఇరిగేషన్ ఇంజినీర్లపై కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం
- ఒకేరోజు 130కిపైగా ప్రశ్నలు

4

# పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకిని..

- నా భవితవ్యం ప్రశ్నార్థకం..
- లొసుగులతోనే ఫిరాయింపులు..
- కాంగ్రెస్ పార్టీ సొంత ఇళ్లు లాంటిది
- ప్రస్తుత పరిణామాలపైనే అసంతృప్తి...
- ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్ళు లాంటిదని, కాంగ్రెస్ పార్టీ మీద నాకు ఎలాంటి కోపం లేదని ప్రస్తుత జరుగుతున్న పరిణామాలపైనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దారుణంగా హత్యకు గురైన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన నివాసంలో కలిసి జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నేను మొదటి నుంచి నేను పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకిస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో నా అనుభవం ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారిందని, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే సస్పెండ్ చేయాలని చట్టంలో ఉందని చట్టంలో ఉన్న కొన్ని లొసుగులను కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు. ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎప్పుడూ వ్యతిరేకమేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీతో ఉందని అలాంటప్పుడు ఇతర పార్టీల వాళ్లని చేర్చుకోవడం ఎందుకని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెసు పార్టీలో చేర్చుకోవడం మూలంగా ఆ నియోజకవర్గాల్లోని కరుడు గట్టిన కాంగ్రెసు క్యాడర్ లో అయోమయం నెలకొందని దీంతో 10 ఏళ్ళు ప్రతిపక్షంలో ఆపార్టీ నాయకులతో పోరాటం చేసిన వారికి పార్టీ ఫిరాయింపుల వల్ల ఇబ్బందులు ఎదరవుతున్నాయని పేర్కొన్నారు.

# హత్యా రాజకీయాలు సరికాదు..

- హతుడు గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- జీవన్ రెడ్డితో మాట్లాడతా
- గౌరవాన్ని కాపాడుతాం
- మంత్రి శ్రీధర్ బాబు



**జనపదం, జగిత్యాల :** జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంగారెడ్డి హత్య ఘటన పట్ల సీరియస్ గా వ్యవరిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జగిత్యాల ఘటనకు సంబంధించిన వివరాలన్నీ పార్టీకి చేరాయన్నారు. జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. దాడి వెనుక ఎవరున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్ లో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు.. హతుడు గంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండంగా ఉంటుందన్నారు. గంగారెడ్డి హత్యపై విచారణ జరిపి, ఆ కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా డీజీపీ, ఎస్పీకి ఆదేశాలు జారీ చేశామన్నారు. అత్యంత సన్నిహితుడిని కోల్పోవడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర విచారంలో ఉన్నట్లు పార్టీ దృష్టికి వచ్చిందన్నారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతను వదులుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని, ఆయనతో తాను మాట్లాడి పరిస్థితులను చక్కదిద్దుతాని అన్నారు. జీవన్ రెడ్డి గౌరవాన్ని కాపాడుతామన్నారు.



# సమగ్ర కులాల స్థితిగతులపై సర్వే

- ప్రజాభిప్రాయ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు
- డిసెంబర్ 9లోపు సంపూర్ణ సమాచారం సేకరించాలి
- జిల్లా కలెక్టర్లతో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ వీడియో కాన్ఫరెన్స్

**జనపదం, హైదరాబాద్ :** సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ అన్నారు. ఈ మేరకు బుధవారం బీసీ కమిషనర్ బాల మాయాదేవితో కలిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.. సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ జరపాలని ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని తెలిపారు. బీసీలే కాకుండా మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ సహా అన్ని కులాల సమగ్ర వివరాలు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమిషన్ పర్యటన సం బంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని, కమిషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలనే షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలను మీడియా, సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అలాగే జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం ఒక నివేదికను కమిషన్ కు అందించాలన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణ పై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్టేజి పై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు తయారు చేయాల న్నారు.

## 26న జీవో 46 బాధితులతో సమావేశం

**మంత్రి శ్రీధర్ బాబు**

**జనపదం, హైదరాబాద్ సిటీ :** 46 జీవో బాధితులతో ఈ నెల 26న సమావేశం సమావేశం ఏర్పాటు చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. బాధితులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి తమ సమస్యలను, బాధితులు వెల్లడించాలని ఆయన సూచించారు. జీవో 46 వల్ల ఏ రకంగా నష్టం జరుగుతుంది., సాధ్యసాధ్యాలు వంటి అంశాలపై సీఎస్ తో బాధితులు చెప్పుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు గాంధీభవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వీఆర్ఏలు, డీఎస్సీ అభ్యర్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రాలను అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# అంబుజా మా దగ్గరొద్దు..

- సిమెంట్ ఫ్యాక్టరీ వద్దొని స్థానికుల ఆందోళన..
- ఆలోచన విరమించుకోండి..
- అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో నిరసన వ్యక్తం చేసిన ప్రజలు



**జనపదం, హైదరాబాద్ సిటీ:** రామన్నపేట మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం మధ్యలో నెలకొల్ప తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో లాయర్లు, ప్రజలు, కార్మికులు కర్షకులు రైతులు, విద్యార్థులు, మేధావులు, అందరూ అభిప్రాయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకతను వ్యక్తం చేశారని వెంటనే అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు జనం నివసించే ప్రాంతాలకు దగ్గరలో నెలకొల్పాలని ఆలోచన సరికాదని సిమెంట్ కంపెనీ పొల్యూషన్ గాని కెమికల్ పొల్యూషన్ వాయు పొల్యూషన్ నీటి పొల్యూషన్ విపరీతంగా ఉండడం జరుగుతుందని ప్రజలు జీవనం విధానంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని వెంటనే ఈ కంపెనీ విరమించుకోవాలని ఆయన కోరారు సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ఆలోచన చేస్తే ఎంతటి వరకైనా పోరాడి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు కోర్టు నూతన బిల్డింగు కంపెనీకి 500 మీటర్ల సమీపంలో ఉందని నూతన కోర్టు భవనాన్ని శంకుస్థాపన చేయనున్నామని ఏడు మండలాల నుండి వందల సంఖ్యలో ప్రజలు నిరంతరం కోర్టుకు వచ్చి వెళుతుంటారని ఆయన అన్నారు వెంటనే అంబుజా సిమెంట్ కంపెనీ నెలకొల్పాలని ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వృక్షాల పరిరక్షణపై హైడ్రా దృష్టి

**జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీశాఖ అధికారులతో కమిషనర్ ఏవీ రంగనాథ్ సమీక్ష**

**జనపదం, హైదరాబాద్ సిటీ :** హైదరాబాద్ నగరంలో వృక్షాల పరిరక్షణపై హైడ్రా దృష్టి సారించింది. ఈ మేరకు బుధవారం హైడ్రా కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీశాఖ అధికారులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వాటర్ ల్యాండ్ అండ్ ట్రీ యాక్ట్ (వాల్టా) చట్టం అమలవుతోన్న తీరును పరిశీలించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా , అటవీ శాఖ సిబ్బందితో జోన్ల వారీగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో వృక్షాల స్థితిగతులపై సర్వే చేయాలని ఈ సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. కూలడానికి సిద్ధంగా ఉన్న వృక్షాల విషయంలో తీసుకోవల్సిన చర్యలు, ట్రీ ట్రాన్స్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారి కూలేందుకు సిద్ధంగా ఉన్న వృక్షాలను గుర్తించి, ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారిన చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని నిర్ణయించారు. వృక్షాలు తొలగించిన చోట్ల మొక్కలు నాటనున్నారు. విద్యుత్ తీగలకు తాకుతోన్న చెట్ల కొమ్మలను శాస్త్రీయ పద్దతులలో తొలగించనున్నారు.

# సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం

**సింగరేణి సీఎండి బలరామ్ ఆదేశాలు.**




**జనపదం, బ్యూరో :** సింగరేణిలోని వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే 300 కారుణ్య నియామక అభ్యర్థులకు నియామక పత్రాల అందజేయాలని, 272 పోస్టులకు ఈ నెల 24న గురువారం నుంచి సర్టిఫికేట్ వెరిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో ఆయన సంబందిత అధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీలైనంత త్వరగా సర్టిఫికేట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి, అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 300 మంది కారుణ్య నియామక అభ్యర్థులకు కూడా నియామక పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఎక్స్ టర్నల్ పద్ధతిలో నిర్దేశించుకున్న 599 పోస్టులను తొలిసారిగా ఆన్లైన్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, అలాగే సర్టిఫికేట్ వెరిఫికేషన్ ను కూడా పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే ఇంటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను గుర్తించి నియామకాలను చేపట్టాలన్నారు.కంపెనీలో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు చేరుతున్న నేపథ్యంలో వారి సేవలను గనుల్లో సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదే క్రమంలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాల్లో చేరే వారిని, భూ గర్భ గనుల్లో విధులు నిర్వహించేందుకు విధి విధానాలను త్వరగా తయారు చేయాలని స్పష్టం చేశారు. ఇక కంపెనీలో మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా, ఉత్పాదకతను పెంచడానికి అవకాశం ఉంటుందని, ఈ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సుదీర్ఘ కాలంగా భూ గర్భ గనుల్లో పని చేస్తున్న సీనియర్ కార్మికులకు పదోన్నతుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే కొన్ని ఏరియాల్లో ఖాళీలు లేకపోవడం వల్ల, కొన్ని విభాగాల్లో కార్మికులకు ప్రమోషన్లు దక్కని విషయంపై అధ్యయనం చేసి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరిన కార్మికులు గైర్హాజరు కాకుండా చూసేందుకు అన్ని ఏరియాల్లోనూ కౌన్సిలింగ్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలన్నారు. ఇంకా ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుండి జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం (ఐఆర్, పీఎం) శ్రీమతి కవితా నాయుడు, కొత్తగూడెం నుండి జీఎం (వెల్ఫేర్, ఆర్సీ) శామ్యూల్ సుధాకర్, జీఎం (ఎంఎస్) సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి వస్తారు.. సమాచారం ఇవ్వండి

**తెలంగాణలో బీసీ కులగణనపై వీహెచ్ కీలక కామెంట్స్**



**జనపదం, హైదరాబాద్ :** తెలంగాణలో ఈ నెల 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పాలని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. కులగణన చేసేందుకు గ్రామాలకు, మండలాలకు అధికారులు వస్తారని, ప్రజలు వివరాలు ఇచ్చి సహకరించాలన్నారు. బీసీ కులగణన జరిగితే వారి జనాభా ఎంతో తెలుస్తుందని, ఎస్సీ, ఎస్టీలు అందరూ వారి జనాభా తెలియాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన తెలంగాణలో మొదలుపెట్టారు. గతంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. బీసీల పిల్లలు ఐఐటీ, ఐఐఎంలో చదువుతున్నారు. అందరూ కులగణనను వినియోగించుకోవాలి. వివరాలు ఇవ్వడం ద్వారా పంచాయతీ, మేయర్ ఎన్నికల్లో అందరికీ అవకాశం ఉంటుంది.



## 800 సెల్ ఫోన్ల స్వాధీనం..

- సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనకూడదు..
- క్రైమ్ డీసీసీ నరసింహ

**జనపదం, సైబరాబాద్ :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీసీఎస్ బాలనగర్, శంషాబాద్, ఐటీ సెల్, రాజేంద్రనగర్, మాదాపూర్, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 8వందల సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సైబరాబాద్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీ నరసింహ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2024 లో ఇది నాలుగోసారి భారీ ఎత్తున సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సారి 8 వందల సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, సెల్ ఫోన్లు స్వాధీనం కోసం ప్రత్యేక బృందాలని సీసీస్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల్లో ఉన్న కూడా సొంత ఖర్చులతో సెల్ ఫోన్లను రప్పించగలిగమని తెలిపారు. ఈ సెల్ ఫోన్ల విలువ 2.4 కోట్లు ఉన్నట్టు సైబరాబాద్ క్రైమ్ డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని క్రైమ్ డీసీపీ అభినందించారు.<

# ఆ ఐపీఎస్ అధికారి నుంచి ప్రాణహాని ఉంది

**అమిత్ షాకు కాంగ్రెస్ ఎమ్మెల్యే లేఖ**

**జనపదం, అహ్మదాబాద్:** ఐపీఎస్ అధికారి నుంచి తనకు ప్రాణహాని ఉందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరోపించారు. బాబా సిద్ధిఖీ మాదిరిగా తాను లేదా తన కుటుంబ సభ్యుల్లో ఎవరైనా హత్యకు గురైతే ఆ ఐపీఎస్ అధికారిదే బాధ్యత అని పేర్కొన్నారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లోని కచ్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీ బుధవారం కేంద్ర మంత్రి అమిత్ షాకు ఈ మేరకు లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) రాజ్‌కుమార్ పాండియన్ తన పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఆయన ఆరోపించారు. దళితులపై అక్రమ ఆక్రమణల కేసుపై చర్చించేందుకు అక్టోబర్ 15న పాండియన్ కార్యాలయానికి తాము వెళ్లినట్లు తెలిపారు. కాగా, తమ మొబైల్ ఫోన్లు బయట ఉంచాలని ఆయన అన్నారని, తాను టీ షర్టు ధరించడాన్ని ప్రశ్నించడంతోపాటు తనపై ఆగ్రహం వ్యక్తం చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీ ఆరోపించారు. అలాగే సమావేశాన్ని అకస్మాత్తుగా ముగించడంతోపాటు మళ్లీ ఎప్పుడూ కూడా తన వద్దకు రావద్దంటూ ఎమ్మెల్యే అయిన తనతో పాండియన్ దరుసుగా ప్రవర్తించినట్లు విమర్శించారు. 'బాబా సిద్దిఖీలా నేను, నా కుటుంబ సభ్యులు లేదా నా టీమ్‌లోని ఎవరైనా హత్యకు గురైతే, దానికి కేవలం ఐపీఎస్ అధికారి రాజ్‌కుమార్ పాండియన్ మాత్రమే బాధ్యత వహిస్తారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఫేక్ ఎన్‌కౌంటర్ కేసులో ఏడేళ్లు జైలులో ఉన్న ఆ అధికారి పాత్ర ఏంటో గుజరాత్ రాష్ట్రం మొత్తానికి తెలుసని ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీ విమర్శించారు. ఏం జరిగినా సరే గుజరాత్‌తోపాటు దేశంలోని దళితులు, వెనుకబడిన తరగతులు, బహుజనుల గౌరవం, ఆత్మగౌరవం కోసం తాను ఎప్పటికీ పోరాడతానని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

**మూడు స్మార్ట్ సిటీలను సందర్శించిన సభ్యులు**

**జనపదం, బ్యూరో :** దక్షిణ కొరియాలోని ఇంచియాన్ నగరంలో భాగమైన చియోంగ్న, సొంగడో, యోంగ్ జోంగ్ అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను రాష్ట్ర మంత్రుల బృందం సందర్శించింది. ఈ పర్యటనలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మూడు అంతర్జాతీయ స్మార్ట్ సిటీలకు సంబంధించిన అంశాలను అక్కడి నగరపాలక సంస్థ డైరెక్టర్ యుంగ్ జే సన్ తదితర అధికారులతో మంత్రుల బృందం చర్చించింది.

# 'మహా'కూటమి మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

**65 మందితో అభ్యర్థులను ప్రకటించిన ఉద్ధవ్ శివసేన తొలి జాబితా విడుదల చేసిన ఎన్సీపీ**



**జనపదం, ముంబై :** ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం శివసేన ఉద్ధవ్ వర్గం 65 మంది అభ్యర్థులతో జాబితాను విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే కుమారుడు ఆధిత్య ఠాక్రే తనయుడు, మాజీ మంత్రి ఆదిత్య థాకరే వర్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మహిమ్ నుంచి మహేశ్ సావంత్, థానే అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజన్ విచారేను బరిలోకి దింపనున్నట్లు ఉద్ధవ్ వర్గం ప్రకటించింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కేదార్ నుంచి పోటీ చేయనున్నారు. షిండే కోప్రి-పచ్పఖాడి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి బరిలోకి దిగుతుండగా.. ఆయనపై కేదార్ దిఘేను ఆయనపై బరిలోకి దింపబోతున్నది. 288 నియోజకవర్గాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్‌లో ఒకే విడుదలో ఎన్నికల జరుగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఎన్‌డీఏ కూటమిలోని ఎన్సీపీ (అజిత్ పవర్), శివసేన (ఏక్‌నాథ్ షిండే) పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. తాజాగా మహా వికాస్ అఘాడి కూటమిలోని శివసేన (ఉద్ధవ్) అభ్యర్థులను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్‌సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్) పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. మూడు పార్టీలు 85 సీట్ల చొప్పున పోటీ చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతం 270 నియోజకవర్గాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కూటమి నేతలు తెలిపారు. మిగతా 18 సీట్లపై సమాజ్‌వాదీ పార్టీతో చర్చించాక నిర్ణయం తీసుకుంటామని ఎంవీఏ కూటమి పేర్కొంది. ఈ క్రమంలోనే శివసేన (ఉద్ధవ్ థాకరే) 65 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది.

**బారామతి నుంచి అజిత్ పవార్ పోటీ**

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం తొలి జాబితా విడుదల చేసింది. 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి అజిత్ పవార్ పోటీ చేయనున్నారు. ఎన్సీపీకి చెందిన 26 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను కూడా అభ్యర్థులుగా తొలి జాబితాలో పేర్కొన్నారు. యెవ్లా స్థానం నుంచి ఎన్సీపీ సీనియర్ నాయకుడు ఛగన్ భుజ్‌బల్, నవాపూర్ సీటు నుంచి దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత మాణిక్‌రావు గవిత్ కుమారుడు భరత్ గవిత్ పోటీ చేయనున్నారు. కాగా, ఎన్సీపీకి చెందిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్‌ను దిండోరి నుంచి, గతంలో బీజేపీలో ఉన్న మాజీ మంత్రి రాజ్‌కుమార్ బడోలేను అర్జుని-మోర్గావ్ నుంచి బరిలోకి దించింది. అంబేగాన్ నుంచి దిలీప్ వైస్-పాటిల్, పార్లీ నుంచి ధనంజయ్ ముండే, కాగల్ నుంచి హసన్ ముష్రిఫ్ పోటీ చేయనున్నారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్సీపీలో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు సుల్భా ఖోడ్కే (అమరావతి), హిరామన్ ఖోస్కర్ (ఇగత్‌పురి)లను కూడా ఎన్సీపీ అభ్యర్థులుగా ఆ పార్టీ ప్రకటించింది.



# వయనాడ్ లో కాంగ్రెస్ రోడ్ షో

**జనపదం, కేరళ :** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల రణరంగంలోకి దూకారు. కేరళలోని వయనాడ్‌కు జరగనున్న ఉప ఎన్నికల బరిలోకి దిగిన ఆమె మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ స్థానానికి రాజీనామా చే యడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. నామినేషన్ దాఖలుకు ముందు సోదరు డు రాహుల్‌గాంధీతో కలిసి ప్రియాంక రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్టీ సీనియర్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నేతలను కలిసేందుకు ప్రియాంక నిన్ననే వయనాడ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ వయనాడ్ ప్రజలకు తన మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని పేర్కొన్నారు. తన సోదరి ప్రియాంకగాంధీని మించిన ప్రతినిధి ఎవరూ ఉండరని కితాబిచ్చారు. ఈ ఎన్నికల్లో ఆమె వి జయం సాధిస్తుందని, పార్లమెంట్‌లో వయనాడ్ నుంచి శక్తిమంతమైన గొంతు అవసరమని పేర్కొన్నారు. ప్రియాంకపై బీజేపీ నాయకురాలు నవ్య హరిదాస్, సీపీఐ సీనియర్ నేత సత్యన్ మోకెరి పోటీ పడుతున్నారు. నవంబర్ 13న ఎన్నికలు , 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## స్కూల్ బస్సు ఢీ- విద్యార్థిని మృతి

**జనపదం, మెదక్ :** స్కూల్ బస్సు ఢీకొని మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం మక్త లక్ష్మపూర్ గ్రామానికి చెందిన బోయిని అశ్విని (6) మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. అశ్విని చందు ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. మక్త లక్ష్మాపూర్ నుంచి పెద్ద శంకరంపేటలోని శ్రీ సాయి చైతన్య స్కూలుకి అశ్వినిని తీసుకెళ్లాడు. ఎప్పటిలాగే బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో బస్ స్టాండ్ లో బస్సు దిగి నిల్చొని ఉంది. ఈ ఇంటికి వెళ్తున్న క్రమంలో బస్సు ముందు భాగం ఢీకొట్టడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. బస్సు ముందు భాగంలో నుంచి ఇంటి వైపు వెళ్తున్న బాలిక డ్రైవర్ కు కనిపించక పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని జోగిపేటకు పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. అయితే పాఠశాల యాజమాన్యం వచ్చే వరకు కదలమని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో పీయూసీది కీలకపాత్ర

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- కమిటీ సభ్యులంతా ప్రతి సమావేశానికి హాజరుకావాలి
- శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ప్రారంభ సమావేశం
- హాజరైన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు



**జనపదం, హైదరాబాద్ :** ప్రభుత్వ రంగ సంస్థ (పీయూసీ)లు కేవలం ఆర్థిక వనరుల సంస్థలే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పీయూసీ) ప్రారంభ సమావేశం చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య అధ్యక్షతన జరిగిన జరిగింది. ముఖ్య అతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి, లక్ష్మీకాంతారావు, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి.నరసింహా చార్యులు, తెలంగాణ రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ పి.మాధవి, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ శాసన మండలి ద్వారా ఏర్పాటు చేయబడిన కమిటీల్లో ప్రభుత్వ లెక్కల కమిటీ, అంచనాల కమిటీ, ప్రభుత్వరంగ సంస్థల కమిటీ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక వ్యవహారాలను సమీక్షించి, తగు సూచనలు చేస్తాయన్నారు. కమిటీ సభ్యులంతా ప్రతి సమావేశానికి హాజరై, ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా అధ్యయనం చేసి, క్రియాశీలకంగా చర్చల్లో పాల్గొనాలన్నారు. కమిటీ చైర్మన్ చాలా ఉత్సాహవంతుడని, ఆయన ఆధ్వర్యంలో కమిటీ చాలా సమర్థవంతంగా పనిచేస్తుందనే నమ్మకం, విశ్వాసం నాకున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లోని అవకతవకలను, లోపాలను సరిదిద్దడం ద్వారా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు బలపడి, ఆరోగ్యకరంగా పనిచేసి, ప్రభుత్వానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడానికి కమిటీ పని చేయాలని కోరారు.

**కమిటీలకు అత్యంత ప్రాధాన్యం**

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ అత్యంత ప్రాధాన్యత కలదని, సర్కారుకు రాబడిని తీసుకొచ్చే ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేస్తాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థల అకౌంట్లను, నివేదికలను, కాగ్ సమయానుసారము ఆయా సంస్థలపై ఇచ్చే నివేదికలను పరిశీలించి, తిరిగి వాటిపై శాసన మండలికి తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలను సమర్పిస్తుందన్నారు. పరిశీలన నిమిత్తం అవసరమైతే కమిటీ క్షేత్ర స్థాయి పర్యటనలు కూడా చేపట్టొని, ఇతర రాష్ట్రాలు సందర్శించి, ఆయా రాష్ట్రాలలోని సిస్టర్ కమిటీలతో సమావేశం నిర్వహించవచ్చన్నారు.

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కమిటీలకు అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణ వ్యవస్థకు తద్వారా ప్రజలకు ఎప్పుడూ జవాబుదారీగా ఉండాలని, ఈ సూత్రాన్ని తూ.చా. తప్పకుండా అమలు చేయాలంటే రెండు వ్యవస్థల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన అతి ముఖ్యమైన ఫైనాన్షియల్ కమిటీలలో ఇది కూడా ఒకటని, ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును కంట్రోల్ చేయుట దీని ముఖ్య ఉద్యేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలోని ప్రభుత్వరంగ సంస్థలు/కార్పొరేషన్ల అకౌంట్లను, నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసే అధికారం ఈ కమిటీ కలిగి ఉందన్నారు.

**ఎప్పుడూ జవాబుదారీగా ఉండాలి**

శాసన మండలి ద్వారా ఏర్పాటు చేయబడే ఫైనాన్స్ కమిటీల్లో ముఖ్యమైన ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి నన్ను చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎంతో మంది ప్రముఖులు, మేధావులు ఈ కమిటీకి చైర్మన్లుగా సేవలు అందించారన్నారు. కమిటీ సభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందినప్పటికీ కమిటీ సమావేశాల్లో ఫలప్రదమైన చర్చలు జరిపి సాధ్యమైనంత వరకు ఏకాభిప్రాయముతో నిష్పక్షపాతంగా పనిచేసి, కమిటీ తన కర్తవ్యాలను నెరవేర్చుతూ లక్ష్యాలను సాధించుటలో మనమందరం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యమవుతున్నాయని, ఆయా సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోందవాపోయారు. ప్రభుత్వరంగ సంస్థలకు నూతన జవసత్వాలను తీసుకొచ్చి, తిరిగి ఆ సంస్థలను బలోపేతం చేసి నూతనోత్తేజంతో పని చేసేలా ఈ కమిటీ పని చేస్తుందని, అందుకు సభ్యులంతా సహకరించాలని కోరుకుంటున్నాను.

## రేవంత్ డబుల్ ఇంజన్‌కు మరో అర్థం ఇదే..

- ప్రధాని ఆదేశాల మేరకే సీఎం నడుచుకుంటున్నారు.?!
- సీఎంపై హరీష్ రావు ఫైర్



**జనపదం, బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ ... కేటీఆర్ మరోసారి ఫైర్ అయ్యారు. ప్ర... రమే రేవంత్ నడుచుకుంటున్నారంటూ ... చారు. బడే భాయ్ ఆజ్ఞలను సీఎం రేవంత్ తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. అదాని సంతృప్తి కోసం సీఎం ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ పాలనను విమర్శించడమే పనిగా ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోస్టులు కొనసాగుతోంది. రుణమాఫీ, హైడ్రా, మూసీ ఇలా ఏదో ఒక అంశంపై ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఏకిపారేస్తున్న పరిస్థితి. తాజాగా మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు కేటీఆర్. రేవంత్ దృష్టిలో డబుల్ ఇంజన్‌కు మరో అర్థం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అంబానీపై కూడా బీఆర్ఎస్ నేత విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధాని ఆదేశానుసారమే రేవంత్ నడుచుకుంటున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. బడేభాయ్ ఆజ్ఞలను సీఎం తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. అదాని సంతృప్తి కోసం ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబట్టారు. అదానికి మేలు చేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. రేవంత్ చేసే దుర్మార్గాలపై బీజేపీ మౌనం వహిస్తోందంటూ కేటీఆర్ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు.”

## భూదాన్ లో మీ పాత్రేంటి..?

**(మొదటిపేజీ తరువాయి)**

ఈడీ పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. భూదాన్ భూములను బదిలీ చేయమని ఎవరైనా ఒత్తిడి చేశారా అనే కోణంలో ఆరా తీశారు. అంతేకాకుండా ఈ భూముల బదిలీ వెనక కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా ఆరోపణలు ఉన్నాయని, దానిలో ఎవరెవరు ఉన్నారని ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. అప్పుడు కలెక్టర్గా మీ పాత్ర ఏమిటని, భూములను ఎందుకు బదిలీ చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. అయితే, ఈ సమాధానాలపై ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ సమాధానాలు దాట వేసినట్లుగా ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే మళ్లీ విచారణ చేయనున్నారు. కాగా.. 50 ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతం అయినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ విచారణలో భూదాన్ భూముల భాగోతం వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ విచారణ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరిపింది. ఈ క్రమంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి.

**అసలేమిటి..?**

నాగరంలోని సర్వే నెంబర్ 181, 182 లోని 102.2 ఎకరాలపై కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఇందులో 50 ఎకరాల భూమి భూదాన్ బోర్డ్‌కు చెందినదని బోర్డ్ వాదిస్తోంది. అయితే ఈ భూమి జబ్బార్దస్త ఖాన్ అనే వ్యక్తి పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది. తరువాత కాలంలో జబ్బర్దస్తూ ఖాన్ కొడుకు హాజీ ఖాన్ ఈ 50 ఎకరాలు ల్యాండ్‌ను భూదాన్ బోర్డ్‌కు దానం చేశారు. అయితే 2021లో హాజీఖాన్ వారుసరాలినంటూ 40 ఎకరాలు తనదేనని ఖాదురున్నీసా అనే మహిల దరఖాస్తు చేసింది. దీంతో ఆఘమేఘాల మీద ఆమె పేరు మీద భూమి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. క్షేత్ర స్థాయిలో ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ ఆమెకి అనుకూలంగా పని చేసినట్లు విచారణలో బయటపడింది. అనంతరం ఈ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీకి అమ్మకాలు చేసినట్లు విచారణలో తేలింది. దీంతో ఎన్నికల సమయంలో ఈ భూమికి సంబంధించి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఈ భూమి పై క్రయవిక్రయాలు జరగకుండా ధరణిలో నిషేధిత జాబితాలో అధికారులు పెట్టారు. ఈ వ్యహారం కోర్ట్‌కు చేరడంతో న్యాయస్థానం ఆదేశాలతో అప్పటి ఎమ్మార్వో జ్యోతి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఈఐపీఎల్ కన్స్ట్రాక్షన్ యజమాని కొండపల్లి శ్రీధర్‌పై కేసు నమోదు అయ్యింది. రెండు కేసులో భారీ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు జరగడంతో ఈడీ రంగంలోకి దిగింది. ప్రస్తుతం ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ విచారణ చేసింది. దాదాపు ఏడున్నర గంటలు ఆయన్ను విచారించింది.

# చార్జీల పెంపుపై బహిరంగ విచారణ..

- పేద, మధ్య తరగతి గృహ వినియోగ దారులపై భారం పడదన్న అధికారులు
- నెలకు 300 యూనిట్లకు పైగా వినియోగించే వారి ఫిక్స్‌డ్ చార్జీలపై స్వల్ప పెంపు
- చార్జీల పెంపు వద్దే వద్దన్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్




**జనపదం, హైదరాబాద్ బ్యూరో :** విద్యుత్ నష్టాలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ యూనిట్ రేట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు తగు ప్రతిపాదనలు సైతం ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ కమిషన్)కు అందాయి. దీనిపై బుధవారం నగరంలో విద్యుత్ నియంత్రణ భవన్ లో బహిరంగ విచారణ చేపట్టింది. విద్యుత్ కమిషన్ నుంచి వచ్చిన ప్రతిపాదనలను సీఎండీ ముషారఫ్ ఫరూఖీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలో గరిష్ఠ డిమాండ్ 9910 మెగా వాట్లకు చేరిందన్నారు. రాష్ట్ర పరిధిలో 15,623 మెగావాట్ల కు చేరిందిదన్నారు. పంపిణీ నష్టాలను 4.75 శాతానికి తగ్గించామని, ఏటీసీ నష్టాలను సైతం 19.03 శాతానికి తగ్గించామన్నారు. రూ.1.08 గా నున్న ఏసీఎస్ ఏఆర్ఆర్ గ్యాప్ ను రూ.0.81 శాతానికి తగ్గించామన్నారు. ప్రతి యూనిట్ కు రూ.6.45 స్పెసిఫిక్ రెవెన్యూ వస్తున్నదని వివరించారు. నిర్వహణ, మరమత్తుల పనుల్లో పారదర్శకత కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో టిడిఎఐఎస్ఎస్ యాప్ ను రూపొందించామన్నారు. చార్జీల పెంపు ప్రతిపాదనలు వచ్చినప్పటికీ సామాన్య, పేద, మధ్య తరగతి వినియోగదారులపై ఎలాంటి భారం వేయట్లేదని స్పష్టం చేశారు. వారి విద్యుత్ ఛార్జీలపై ఎలాంటి పెంపు వుండదన్నారు. నెలకు 300 యూనిట్లకు పైగా వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారుల ఫిక్సెడ్ చార్జీల పై స్వల్ప పెంపు ప్రతిపాదించామన్నారు. కాగా అధికారులు వెల్లడించిన నిర్ణయంపై బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించింది. విద్యుత్ చార్జీలను పెంచవద్దని విద్యుత్ నియంత్రణ భవన్‌లో ఎలక్ట్రిసిటి రెగ్యులేటరి కమిషన్ (ఈఆర్సీ) బహిరంగ విచారణ సందర్భంగా హాజరై వాదనలు వినిపించిన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి కోరారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారే అవకాశం ఉన్న విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించాలని ఈఆర్సీను విజ్ఞప్తి చేశానన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రజలు కరెంటు విషయంలో పడరాని అగచాట్లు పడ్డారని, 2014 లో రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసిఆర్ దార్శనికతతో విద్యుత్ రంగాన్ని వేల కోట్లతో తీర్చిదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని అన్నారు. 7 వేల మెగా వాట్ల నుండి 24 వేల మెగావాట్ల సామర్థ్యం వైపు తెలంగాణను తీసుకెళ్లారని అన్నారు. ట్రాన్స్ మిషన్ లైన్లను బలోపేతం చేశారని, లెక్కకు మిక్కిలి సబ్ స్టేషన్ లు , ట్రాన్స్ ఫార్మర్ లు ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వ్యవసానికి ఉచిత, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను అనేక రెట్లు పెంచారని, పారిశ్రామిక రంగానికి నిరంతరాయ విద్యుత్ అందించారని, ఇలా విద్యుత్ రంగంలో తెలంగాణ స్వర్ణ యుగాన్ని ఆవిష్కరించిందని వెల్లడించారు.విద్యుత్ చార్జీలు పెంచకుండా రాష్ట్ర సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగేందుకు గత కేసిఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అందుకు విరుద్ధంగా ఈ ప్రభుత్వం డిస్కంలతో విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీకు పంపించి రాష్ట్ర విస్తృత ప్రయోజనాలకు దెబ్బతీయ చూస్తున్నదని ఆరోపించారు. విద్యుత్ చార్జీలు పెంచడం అంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలందరి ఆదాయానికి గండి కొట్టడమేని మధుసూధనాచారి అన్నారు.ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలపై చిత్త శుద్ధి ఉంటే డిస్కంలు ప్రతిపాదించిన ధరల పెంపు భారాన్ని ప్రభుత్వమే సబ్సిడీ రూపేణా భరించాలని డిమాండ్ చేశారు. ఈ విచారణలో ఎమ్మెల్సీ మహమూద్ ఆలీ, సురభి వాణి దేవి , తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.

# 25న ధర్నాకు తరలిరావాలి..

- మూసీ బాధితుల కోసం పోరాడుతాం..
- ఎంపీ ఈటల రాజేందర్
- మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ పర్యటన..
- బాధితులకు ధైర్యం చెప్పిన నేతలు..

**జనపదం, హైదరాబాద్ సిటీ :** ఉప్పల్ నియోజకవర్గంలోని మూసీ పరివాహక ప్రాంతమైన రామంతపూర్ లోని కేసీఆర్ నగర్, బాలకృష్ణ నగర్, సాయి కృష్ణ నగర్ ప్రాంతాలను ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తదితరులు బుధవారం సందర్శించారు. ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద మూసీ బాధిత కుటుంబాల కోసం చేపట్టే ధర్నాకు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసీఆర్ పై విసిగిపోయి, కాంగ్రెస్ ఆశ చూపే కాంగ్రెస్ ని గెలిపించిన పాపానికి రెండు మూడు నెలలుగా చెరువుల వద్ద, మూసీ పరివాహక ప్రాంతం వద్ద గత ముప్పై ఎండ్లకు పైగా ఇంటి నిర్మాణాలు చేపట్టి నివసిస్తున్న కుటుంబాలకు కంటి మీద కునుకు లేకుండా రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందన్నారు. శనివారం, ఆదివారం వస్తే చాలు ఈ ప్రాంత ప్రజలు నిద్రలేకుండా భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల శవాల మీద నడుచుకుంటూ వెళ్లి ఐమాక్స్ లాంటి నిర్మాణాలు చేపట్టుకోవాల్సి వస్తుంది కానీ మా గొంతులో ప్రాణం ఉండగా ఇక్కడి ఇండ్లను కూల్చనీయమని ఇక్కడి ప్రజలు చెబుతున్నారన్నారు. రేవంత్ ప్రభుత్వం సామాన్య ప్రజానీకంపైన దౌర్జన్యం కొనసాగిస్తున్నారని, బీజేపీ ఈ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఇండ్లను కూలగొట్టాలని ప్రయత్నిస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పార్టీపరంగా మూసి పరివాహక ప్రాంతం ప్రజల ఇండ్లను సందర్శించి, బాధితుల మాటలను విని 25న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తుమన్నామని ఈటల ప్రకటించారు. రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, కానీ సుందరీకరణ పేరుతో కూల్చే ప్రయత్నం చేయొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు, మూసీ పరివాహక ప్రాంతం బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### కూల్చడం అన్యాయం..

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను బలవంతంగా కూల్చడం అన్యాయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్ షా కోట్ లో మూసీ రివర్ బెడ్ బాధితులను బీజేపీ నాయకులతో కలిసి పర్యటించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూసీ పునరుజ్జీవానికి భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని కేవలం కాంగ్రెస్ అవలంబిస్తున్న తీరుకే వ్యతిరేకమన్నారు. ఈ నెల 25 న హైదరాబాద్ నగరంలో మూసీ బాధితులతో కలిసి మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఛీ‘ఐ’

- వరంగల్ లో దారుణం
- బాలికపై లైంగికదాడికి యత్నం

**జనపదం, వరంగల్ :** కాజీపేట పోలీస్ స్టేషన్ లో ఓ సీఐ పై ఫోక్సో కేసు మంగళవారం రాత్రి నమోదైంది. కాజీపేట ఎస్సై లవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పీజేఆర్ అపార్టుమెంట్ లో వీఆర్ ఆటార్చులో ఉన్న రవికుమార్ కుటుంబ సభ్యులతో నివాసముంటున్నారు. అదే అపార్టుమెంట్ లో ఉండే ఓ మైనర్ బాలికపై సీఐ అసభ్యకరంగా ప్రవర్తించాడని బాధితురాలు, కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ పై కాజీపేట పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు .కాగా, ఇటీవల మా మునూరు పోలీస్ స్టేషన్ లో సీఐ గా పని చేస్తూ ఐజీ అటాచ్ అయిన సీఐ రవికుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని సమాచారం. కాగా ప్రజలను కాపాడాల్సిన పోలీసులే ఇలాంటి ఘటనలకు పాల్పడడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ‘కొంప’ ముంచుతున్నది..?

**(మొదటిపేజీ తరువాయి)**

నిజమైన లబ్ధిదారులు, కేవలం బీదవారికి మాత్రమే ఫలాలు దక్కేలా చర్యలు తీసుకుంటామని, తన, పర పక్షపాతం ఉండదని, అందునా ఇతర పార్టీల వారా., స్వపక్షపు లబ్ధిదారులా.. అనే వ్యత్యాసాలు కూడా చూడమని ప్రకటించుకున్న పార్టీ పెద్దల మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను తయారు చేయాల్సిన కమిటీ సభ్యుల మధ్య ఇగో ఫీలింగ్స్, తనవారు, పరాయికి చెందిన వారు అనే స్పష్టమైన విభజనతో ఎటూ తేలడం లేదు. సామాన్యుడి ప్రయోజనమే లక్ష్యంగా సాగుతుందని చెప్పుకుంటున్న ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇల్లు చిచ్చు ఎంతో క్లియర్ గా కనిపిస్తున్నది.

**పాత, కొత్త కాంగ్రెస్ డిష్యుం డిష్యుం..**

కాంగ్రెస్ పార్టీలోకి వలసొచ్చిన వారు., దశాబ్దాలుగా పార్టీనే నమ్ముకుని, పార్టీ కోసమే పనిచేస్తున్న వారు అనే తేడా ఇప్పుడు ఎంతో స్పష్టంగా కనిపిస్తున్నది. నిన్నకాక మొన్నొచ్చిన వారు ఎప్పటి నుంచో పార్టీ కోసమే అన్నీ అర్పించుకుంటున్న తమపై అజామాయిషీ చేయడం ఏమిటీ అనే సీనియర్, జూనియర్ వ్యత్యాసం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంతో క్లియర్ గా తెలిసిపోతున్నది. మొన్నటి జనరల్ ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీ తరపున స్వయంగా తమపై పోటీకి దిగిన వారు, తమను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో తేరగా వచ్చి పార్టీలో చేరిన వారు ఇప్పుడు మళ్లీ తమపైనే ఆజమాయిషీ చెలాయించడంపై సీనియర్లు తట్టుకోలేక పోతున్నారు. సరే పార్టీ పెద్దల ఆదేశాలు సీరియస్ గా ఉన్నాయని కలిసిపోవాలనే ఉద్దేశ్యంతో సాగుతున్నా, ఇప్పుడు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వారి మధ్య మనస్పర్థాలను మరోమారు బహిర్గతం అయ్యేలా చేస్తున్నది. జాబితా తయారీలో ఎవరికి నచ్చిన వారిని వారు, ఎవరి అనుయాయులకు వారు., ప్రాధాన్యం ఇవ్వాలని పడుతున్న పోటీతో అసలు పార్టీ ఐక్యతే ప్రశ్నార్థకం అయ్యింది. నియోజకవర్గానికి నాలుగువేల ఇండ్లు వస్తాయని మంత్రి ప్రకటించిన నుంచి ఎవరికి వారుగా తమతమ అనుయాయులకు దక్కాలనే తాపత్రయంలో పార్టీ ప్రయోజనాలను పక్కన పెట్టి వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుండడంతో లొల్లి ముదిరి పాకాన పడింది. ఏ నియోజకవర్గాన్ని చూసినా గెలిచిన వ్యక్తి, ఓడిన నేత మధ్య అంతర్యుద్ధం కళ్లకు కట్టినట్టుగా తెలిసిపోతున్నది.

**పచ్చగడ్డి వేస్తే భగ్గు..**

మరీ ముఖ్యంగా రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్ల చిచ్చు తారాస్థాయికి చేరింది. మొన్నటి వరకు పార్టీతో సంబంధం లేని వ్యక్తి ఇప్పుడు సడెన్ గా వచ్చి పెత్తనం చెలాయిస్తున్న తీరుకు నొచ్చుకుంటున్న పాత నేతలు బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఈ క్రమంలోనే స్టేషన్ ఘన్పూర్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వర్సెస్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఇందిరా మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేవలం తన అనుచరులకే ఇండ్లు దక్కేలా ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఇందిరా ఆరోపిస్తుండగా, పార్టీ శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, వ్యక్తిగత విమర్శలకు సమయం కాదని కడియం పేర్కొంటున్నారు. ఇద్దరు ఎవరికి వారుగా విమర్శ, ప్రతివిమర్శలతో దుమ్మెత్తి పోసుకుంటూ ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై పైచేయి సాధించాలని ప్రయత్నాలు చేస్తుండడంతో నియోజకవర్గంలో పరిస్థితి అంత తేలిగ్గా కొలిక్కి వచ్చే అవకాశాలే లేవనట్టుగా తోస్తోందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. అలాగే మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యలు, ఎంపీతో ఖయ్యానికి కాలు దువ్వుతున్నట్టు తెలుస్తోంది. తమ నియోజకవర్గాల్లో ఎంపీ పెత్తనం ఏంటని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో స్థాయికి మించి కల్పించుకుని తమకు ఇబ్బందికర పరిస్థితులు కల్పిస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యేలు ఎంపీ తీరును దుయ్యబడుతున్నారు. ఎంపీ బలరాం నాయక్ తో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు అమీతుమీకి సిద్ధమవుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిన వారిమి, తమకు ముఖం చెల్లుబాటు కాకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వెళ్తే మళ్లీ ఎలా తిరిగేదని ఎమ్మెల్యేలంతా ఎంపీపై గరమవుతున్నారు.

ఇక భద్రాద్రిలో ఎమ్మెల్యే తెల్లం వర్సెస్ మాజీ పొదెం మధ్య అంతరం ఇందిరమ్మ ఇల్లు ఇంకా పెంచుతున్నది. తనకు చెందిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటూ నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియే నిలిచిపోయేంత పట్టింపులతో మొదులుతున్నారని స్థానికులు ముచ్చటించుకుంటున్నారు. ఇలా ఏ సెగ్మెంట్లో చూసిన సిగపట్లతో అసలు ప్రయోజనాలను అటకెక్కించి పర్సనల్ పట్టింపులతో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. ఎంతో ప్రయోజనం కలిగించాల్సిన పథకాన్ని అబాసుపాలు చేసే తీరుగా వ్యవహరిస్తున్న తీరు మున్ముందు ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో..?

# ఎలా కనిపిస్తున్నాం..?

**(మొదటిపేజీ తరువాయి)**

ఏదో ఇవ్వాలి కాబట్టి ఇచ్చారు., గానీ అసలు అవేమన్న ప్రాధాన్యం ఉన్నవేనా.. అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**రైతు కమిషన్ సభ్యుల నిలదీత..**

ఈ మధ్య నియామకమైన రైతు కమిషన్ సభ్యులు తీవ్ర అసహనంతో నలిగిపోతున్నట్టు తెలుస్తోంది. ఎంతో సీనియర్లమైనా తమకు మొక్కుబడి పదవులతో మమ అనిపించారని వాపోతున్నట్టు సమాచారం. పార్టీనే పట్టుకుని, ఎన్నో అవకాశాలను కూడా వదులకుని వెట్టి చాకిరి చేస్తే మొన్నకాక నిన్నొచ్చిన వారికి పెద్దపెద్ద పదవులు కట్టబెట్టి, తమకు మాత్రం ఏదో విదిల్చినట్టుగా విసిరేసిన తీరు తీవ్ర కలత చెందేలా చేస్తోందని మదనపడుతున్నారు. తమను పార్టీ సీనియర్లుగా గుర్తించకపోవడమే కాకుండా అర్హత కలిగిన పోస్టులకు రెఫర్ చేయకపోవడం బాధేస్తోందంటున్నారు.

**పదవొద్దు.. ఏమొద్దు..**

మరీ ముఖ్యంగా రైతు కమిషన్ సభ్యులైన ఎమ్మెల్సీ రాములు నాయక్, చెవిటి వెంకన్న యాదవ్ తదితరులు తమకు ఈ పదవులొద్దు.. ఏమొద్దని మొహం మీదే చెబుతున్నారు. తమకు అప్రాధాన్యం కలిగిన పోస్టులు కట్టబెట్టి చేతులు దులుపుకున్నారని, తమస్థాయికి తగ్గట్టుగా ఇవ్వనప్పుడు తాము ఎలా ప్రజా సేవలో తలమునకలవుతామని, క్షేత్రస్థాయిలో తమకు తిరిగే అవకాశమే లేకుండా పోయిందని ఖరాఖండిగా పేర్కొంటున్నారు. కనీసంగానైనా గుర్తింపు లేని పోస్టులు ఇచ్చి తమను అవమానించడమే తప్ప మరోటి కాదని, ఈ మాత్రం దానికి ఎందుకు ఇంత బడాయి అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసంగా కూడా ఊహించని ఎందరికో నామినేటెడ్ లో వాళ్లే ఊహించనంత పెద్దపెద్ద పదవులు కట్టబెట్టి తమను అగౌరవ పర్చడమే తప్ప మరేమి లేకుండా చేశారని అనుయాయులు, సన్నిహితుల వద్ద గోడు వెల్లబోసుకున్నట్టు తెలుస్తోంది.

**విద్య కమిషన్ సలహా మండలి తీరు మరోటి..**

ఆకునూరి మురళీ చైర్మన్ విద్యా కమిషన్ కొలువుదీరిన విషయం తెలిసిందే. దానికి అనుబంధంగా అన్నట్టుగా విద్య కమిషన్ సలహా మండలిని ప్రభుత్వం నియమించింది. ఆరుగురు సభ్యుల మండలిలో ఆయా సబ్జెక్టులు, రంగాల్లో విశ్లేషకులు, అనుభవశాలురకు అవకాశం కల్పించారు. కాగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి కూడా వారి నుంచి తీవ్ర విముఖతే వ్యక్తమవుతున్నది. అసలు తమను ఎందుకు సలహా మండలిలో సభ్యులుగా నియమించారో అర్థం కావడం లేదని పలువురు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. తాము ఎవరికి సలహాలు ఇవ్వాలి., ఏమని సలహాలు ఇవ్వాలి,. ఇస్తే స్వీకరించే వారేరి., తమ పోస్టుకు ఉన్న ప్రాధాన్యం ఏంటి..? అని సవాలక్ష ప్రశ్నలు సంధిస్తున్నారు. ఆ మాటకొస్తే తమను సలహా మండలిలో సభ్యులుగా నియమించమని ఎవరడిగారు.. అని కూడా నిర్మొహమాటంగా అడుగుతున్నారు. స్వీకరించే వారు లేకుండా., పట్టించుకునే వారు కానరాకుండా, తమ మానన తాము వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తుంటే ఏదో పదవి కట్టబెట్టామనే బడాయికి పోయి పట్టించుకోని పోస్టులో కూర్చోబెడితే ఒరిగేది ఏమీ లేదంటున్నారు. దశాబ్దాలుగా సంపాదించుకున్న వ్యక్తిగత ఇమేజ్ ను, విద్యా రంగంలో తమస్థాయిలో చేసిన సేవలను ఇలాంటి పేరుగొప్ప తీరు దిబ్బ అన్నట్టు కట్టబెట్టిన పదవులతో తుడిచేసుకోలేమని మొహం మీదే చెబుతున్నారు. తమ స్థాయిని తగ్గించేలా., తమ మాటకు అసలు పట్టింపే లేని విధంగా మసులుకునే మండలిలో తాము ఎలా కొనసాగుతామనుకుంటున్నారో చేపట్టిన వారికే తెలియాలంటున్నారు. తమ పనిని తమను చేసుకోనిస్తే సరిపోతుందని, లేదంటే నిజమైన అధికారాలు కట్టబెట్టి., తమ ఆలోచనలకు విలువిచ్చే పదవుల్లో కూర్చోబెడితే శక్తివంచన లేకుండా కృషి చేస్తామంటున్నారు. అసంతృప్తులను బుజ్జగించడానికో.., లేస్తే పదవులపైనే మోజుతో నడుచుకునే వారికోసం ఇచ్చినట్టుగా తమను కూడా అదే కోవలో లెక్కించి ఇలాంటి విలువ లేని పోస్టులు కట్టబెడితే పట్టుకుని వేలాడడానికి తామేం ఆశపడి లేమంటున్నారు. సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన పోస్టుల్లో సాగుతున్న తమకు ఇలా దూడూ బసవన్న మాదిరి కుర్చీల్లో కూర్చోబెట్టడం అవివేకమైన చర్య అని అభివర్ణిస్తున్నారు. ఇప్పటికైనా తాము అడగని పోస్టులు ఇచ్చి ఏదో ఇచ్చాం కదా అనే ధోరణికి స్వస్తి పలికి నిజమైన తమ సేవలను వినియోగించుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నామని పేర్కొంటున్నారు.

# పొలిటికల్‌బాంబులు పేలుతాయి

- ప్రధాన నాయకులు అరెస్ట్
- ఒకటి రెండు రోజుల్లోనే చర్యలు
- ఆధారాలతో సిద్దమైన ఫైళ్లు
- కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాల్లో అరెస్ట్‌లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జనపదం, బ్యూరో :** రాష్ట్రంలో కీలక నేతలను అరెస్ట్‌చేసే అవకాశం ఉందని, కేవలం ఒకటి, రెండు రోజుల్లోనే పొలిటికల్ బాంబులు పేలుతాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దీపావళి రాకముందే మంత్రి పొంగులేటి రాజకీయ సంచలనాలు సృష్టించే పొలిటికల్ బాంబ్‌లను పేల్చేశారు. సియోల్‌లో హన్ నది పునరుజ్జీవన పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అక్కడ ఓ తెలుగు జాతీయ ఛానల్ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన పాయింట్లలో ఈ చర్యలు ఉంటాయన్నారు. దీనికి సంబంధించి ఫైళ్లు పూర్తి సాక్ష్యాధారాలతో సిద్ధమయ్యాయని మంత్రి వివరించారు. సియోల్ నుంచి మరో రెండు రోజుల్లో హైదరాబాద్ చేరేసరికల్లా చర్యలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కేవలం కక్ష సాధింపులా కాకుండా.. పూర్తిగా ఆధారాలతో చర్యలు ఉంటాయని, ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదన్నారు. తొందరపడి ఎటువంటి ఆధారాలు లేకుండా చర్యలకు వెళ్లబోమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి విచారణ దాదాపు పూర్తయిందని, మొత్తానికి ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ధరణి వంటి అంశాలు ట్రాక్‌లో ఉన్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలు ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని భావించవద్దని, వారు కోరుకునే విధంగా పూర్తి ఆధారాలతో ముఖ్యంగా ఫైళ్లు సాయంతో ముందుకు వెళ్లబోతున్నామని మంత్రి ప్రకటించారు. కాగా, సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి.. రాజకీయ వర్గాల్లో సంచలనం రేకెత్తించే విధంగా మాట్లాడటంతో ఒక్కసారిగా వేడి పెంచింది. ఇప్పటికే హైడ్రా, మూసీ వంటి అంశాలతో పాటుగా లీగల్ ఫైట్లతో రాష్ట్రంలో రాజకీయ ఆసక్తిని పెంచుతున్నాయి. ఇలాంటి సమయంలో కీలక విచారణ సాగుతున్నఅంశాలపై మంత్రి పొంగులేటీ ఈ బాంబు పేల్చారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో కమిషన్.. బహిరంగ విచారణ చేస్తున్నది. ఇటు ఫోన్ ట్యాపింగ్‌లో నిందితులకు రెడ్ కార్నర్‌నోటీసులు కూడా జారీ అయ్యాయి. ధరణిలో సైతం చాలా మార్పులు తీసుకువస్తున్నారు. ప్రభుత్వ భూములను అప్పటి బీఆర్ఎస్ నేతలు కబ్జా చేశారనే ఫిర్యాదులున్నాయి. ఇలాంటి నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.



# ధాన్యం కొనుగోళ్లపై నివేదిక రెడీ

- సీఎం రేవంత్ కి అందజేయనున్న మంత్రివర్గ ఉపసంఘం
- 26 న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదానికి నిర్ణయం
- రైతు సమస్యల పరిష్కారానికి టోల్-ఫ్రీ నంబర్
- సివిల్ సప్లైస్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ ప్రజాప్రతినిధులతో సమీక్ష



**జనపదం, హైదరాబాద్:** ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదికను మంత్రివర్గ ఉపసంఘం సిద్ధం చేసింది. మంత్రివర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులతో కూడిన నివేదికను గురువారం సీఎం రేవంత్ రెడ్డికి అందజేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 26న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో నివేదికపై చర్చించి, ఆమోదిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు బుధవారం నాడు హైదరాబాద్ లోని పౌరసరఫరాల శాఖ భవన్ లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష సమావేశం నిర్వహించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత రావు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యం కొనుగోలు పై బ్యాంకు గ్యారంటీ తో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలపై పలు సిఫార్సు లతో కూడిన నివేదికను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం , హాస్టల్స్, ఐసీడీఎస్ వంటి పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించి సన్నబియ్యంపై (10శాతం పగిలిన బియ్యం) ఉన్న ఖర్చులను పెంచడంతో పాటు వ్యవసాయ శాఖ పాత్ర, ఎస్ డబ్ల్యూసీ / ఏఎంసీ గోదాముల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయడంతో పాటు ధాన్యం నిల్వఉంచే సమయంలో 'డ్రైయేజ్' నష్టంపై ఉపసంఘం అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ తో పాటు మిల్లింగ్ ఛార్జీలు పెంపుదల, నిజామాబాద్ జిల్లాలోని ధాన్యం నిల్వ సామర్థ్యంపై సమీక్షించారు. వివిధ జిల్లాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 60.73 లక్షల ఎకరాల భూమిలో ధాన్యం సాగు చేయబడిందని 146.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో 30 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు దాంతం , 50 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడే విదంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఈ-కుబేర్ ప్లాట్‌ఫారమ్ ద్వారా జమ చేసే ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 7,248 పచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. అందులో 2,539 కేంద్రాలలో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ధాన్యంకొనుగోలు కేంద్రాలలో రవాణా మరియు మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. తేమని కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్రం చేసే పరికరాలు, డ్రయర్లు, తాలును తొలగించే పరికరాలతో పాటుగా సన్నరకం ధాన్యాన్ని గుర్తించడానికి వీలుగా డయల్ కాలిపర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను సనకూర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే నల్గొండ , యాదాద్రి జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ కోసం ధాన్యం కొనుగోలు సాఫీగా సాగుతుందని, కొత్త రికార్డులను సృష్టిస్తుందన్న ఆశాభావాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తం చేశారు.

# క్షమాపణ చెప్పు.. లేదంటే తీవ్ర యాక్షన్..

- పరువుకు నష్టం కలిగిస్తే ఊరుకునేది లేదు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లీగల్ నోటీస్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** కేంద్ర మంత్రి బండి సంజయ్ తనపై నిరాధారమైన, పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. తనపై చేసిన నిరాధారమైన వ్యాఖ్యలకు వారం రోజుల్లోగా భేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ నెల 19 వ తేదీన బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ నోటీసులో పేర్కొన్నారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటాడని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డాడని బండి సంజయ్ ఆరోపణలు చేశారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ చేసిన నిరాధరమైన కామెంట్లను నోటీసులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా తీశారని చెప్పారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని నోటీసులో తెలిపారు. కేవలం తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే బండి సంజయ్ వ్యాఖ్యలు ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, ఫోన్ ట్యాపింగ్ చేశానని, కేసుల నుంచి తప్పించుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్యంగా కలిసిపోయానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయని దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకొని ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా డ్రగ్స్ ఆరోపణలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. వాటిన్నింటిని ఉద్దేశపూర్వకంగా కల్పించిన కట్టుకథలుగా కొట్టిపారేశారు. కేంద్రమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ లాంటి వ్యక్తి చేసే ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి ఉంటుందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం తనపై బురద చల్లాలన్న దురుద్దేశం, తమ పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ నోటీసులో తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, 9 ఏళ్లు రాష్ట్ర మంత్రి గా తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేసిన తనను ఉద్దేశపూర్వకంగా బద్నాం చేసే కార్యక్రమం పెట్టుకున్నారని చెప్పారు. గతంలోనూ బండి సంజయ్ తనపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే శక్తి లేకనే తన వ్యక్తిత్వంపై బురద చల్లే ప్రయత్నం గత కొన్ని సంవత్సరాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదే పదే ఇలాంటి ఆరోపణలు చేయటం ద్వారా ప్రజల్లో తన ప్రతిష్టను నాశనం చేయాలనే కుట్ర తప్ప వారి ఆరోపణల్లో నిజం లేదన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేటీఆర్ నోటీసులో పేర్కొన్నారు. అసత్య ప్రచారం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పకుంటే పరువు నష్టం దావా, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని కేటీఆర్ లీగల్ నోటీసులో హెచ్చరించారు.

# ఏం చేస్తారో చూస్తా భయపడే ప్రసక్తే లేదు..

- నువ్వేమన్న సుద్ధపూసవా..?
- నీకు నోటీసులు పంపుతా కాచుకో..
- అవమానిస్తూ మాట్లాడితే బదులిచ్చినా
- మాటకు మాట నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా
- కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఫైర్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులకు తాను భయపడేది లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక, లీగల్ నోటీసును కేటీఆర్ పంపించారని, ఏం చేసుకుంటారో చూస్తానని, తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. కేటీఆర్ తనకు లీగల్ నోటీసులు పంపినట్లు మీడియాతో చూశానని, విమర్శలకు నోటీసులే సమాధానమా అని ఆయన ప్రశ్నించారు. లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరన్నారు. తాను కూడా కేటీఆర్ కు లీగల్ నోటీసులు పంపిస్తానని, దమ్ముంటే కాచుకోవాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. అందుకు బదులుగా తాను మాట్లాడానని అన్నారు. కేటీఆర్ ఏమైనా సుద్ధపూస అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఆయన భాగోతం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ , డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసన్నారు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని, కానీ తనకు లీగల్ నోటీసులతో బదులిస్తావా అని కేటీఆర్ ను నిలదీశారు. కేటీఆర్ ను చూస్తుంటే జాలేస్తోంది, ఇకనుంచి ఆయనకు నోటీసులతోనే బదిలిస్తానని మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. తాము చట్టాన్ని , న్యాయాన్ని గౌరవించే వ్యక్తులమని, చట్ట ప్రకారం ముందుకు వేళ్తామని బండి సంజయ్ పేర్కొన్నారు.

# సురేఖ వ్యాఖ్యలతో నలిగిపోయా..

- మంత్రి కొండాపై దాఖలు చేసిన కేసులో నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం
- తనతో పాటు పార్టీకి నష్టమని వివరణ..
- కొన్ని మాటలు నోటితో చెప్పలేనని ఆవేదన..
- దాసోజ్ వాయిస్ కూడా రికార్డు..
- మిగతా సాక్షుల రికార్డు 30న...

**జనపదం, హైదరాబాద్ బ్యూరో :** మంత్రి కొండా సురేఖ మాట్లాడిన కొన్ని మాటలు తీవ్ర ఆవేదన కలిగించాయని, వాటిని చెప్పలేకపోతున్నానని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తను డ్రగ్ కు అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానంటూ పబ్లిసిటీ కోసమే దిగజారుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం దాసోజ్ శ్రవణ్ తో కలిసి ఆయన కోర్టుకు హాజరయ్యారు. వారి స్టేట్ మెంట్ ను కోర్టు రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ పై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో బుధవారం నాంపల్లి కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం ఇచ్చారు. ఆమె వ్యాఖ్యలు తనతో పాటు పార్టీకి కూడా తీవ్రంగా నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని కోర్టులో కేటీఆర్ స్టేట్ మెంట్ ఇచ్చారు. తనపై కొండా సురేఖ చేసిన కామెంట్లను చూసి సాక్షులు తనకు ఫోన్ చేశారన్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని వాటిని విని షాక్ గురయ్యానని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులు తనకు 18 ఏళ్లుగా తెలుసని వారు కూడా ఈ వ్యాఖ్యలు విని చాలా బాధపడ్డారని చెప్పారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి అత్యంత దిగజారుడు వ్యాఖ్యలను కొండా సురేఖ చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో తెలిపారు. ఆమె మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా తీవ్ర ఆవేదన కలిగించేలా ఉన్నాయని కోర్టుకు చెప్పారు. నేను డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం పబ్లిసిటీ కోసమే కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు అన్ని చెప్పలేకపోతున్నానని ఫిర్యాదు లో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కేటీఆర్ కోర్టును కోరారు. దాదాపు అరగంట పాటు కోర్టులో కేటీఆర్ తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. కొండా సురేఖ చేసిన కామెంట్ల వీడియోలను ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించారు. కేటీఆర్ తో పాటు సాక్షిగా ఉన్న దాసోజు శ్రవణ్ స్టేట్ మెంట్ ను కూడా కోర్టు నమోదు చేసుకుంది. మిగతా సాక్షుల స్టేట్ మెంట్లను రికార్డ్ ను కోర్టు ఈ నెల 30 కి వాయిదా వేసింది.

గతంలోనూ కేటీఆర్ పై కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అప్పుడు ఎన్నికల సంఘం ఆమె తీరుపై మండిపడింది. అయినప్పటికీ కొండా సురేఖ తీరులో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ అవే ఆరోపణలు చేయటంతో బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ ఆమెకు లీగల్ నోటీసులు ఇచ్చారు. మంత్రి నుంచి ఎలాంటి సమాధానం రాకపోటవంతో కొండా సురేఖ పై పరువు నష్టం దావా కేసును కేటీఆర్ ఫైల్ చేశారు. ఈ నెల 21 నే స్టేట్ మెంట్ రికార్డ్ చేయాల్సి ఉన్నప్పటికీ కేటీఆర్ అభ్యర్థన మేరకు గురువారం వరకు కోర్టు సమయమిచ్చింది. ఇవ్వాళ మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ భవన్ నుంచి కేటీఆర్ సహా ఈ కేసులో సాక్షులుగా ఉన్న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బాల్క సమన్, మాజీ మంత్రి జగదీష్ తో పాటు బీఆర్ఎస్ నేతలు నాంపల్లి కోర్టుకు బయలుదేరారు. కేటీఆర్, దాసోజు శ్రవణ్ ల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకుంది.

# అరెస్ట్ అప్రజాస్వామికం..

- నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ సరికాదు..
- మాజీ మంత్రి హరీష్ రావు

**జనపదం, హైదరాబాద్ సిటీ:** నల్లగొండ జిల్లాల్లో బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేయడంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్ సహా ఇతర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులను అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ, ఇంతటి నిర్బంధాల మధ్య చేయడం దారుణమని, ప్రజా పాలన అంటూ నిర్బంధాల పాలన కొనసాగించడం సిగ్గుచేటన్నారు. అక్రమంగా అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులను, ప్రజా సంఘాల నేతలను, పర్యావరణవేత్తలను తక్షణం విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## పని భారాన్ని గుర్తించాలి..

**(మొదటిపేజీ తరువాయి)** వ్యవసాయ విస్తరణ, సాగు పెంపుదల లక్ష్యంలో భాగంగా 1500 కొత్త ఏఈవోల పోస్టులను సృష్టించారని, దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణ విజయగాథలో ఏఈవోల పాత్ర ఎంతో కీలకమైనది గుర్తు చేశారు. అలాంటి వారి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం శోచనీయం అని విచారం వ్యక్తం చేశారు. ఉద్యోగులపై బలవంతంగా భారం వేయడం, మాట వినలేదని సస్పెండ్ చేయడమే ప్రజాపాలన ముఖ్య ఉద్దేశం అని ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన 163 ఏఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, డిజిటల్ సర్వే ఏఈవోలకు భారం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# మళ్లీ నీళ్లు నమిలిన ఇంజినీర్లు

- మెయింటెనెన్స్ సిబ్బంది ఉన్నారా..?
- కాళేశ్వరంలో ఒక్క నిబంధన పాటించలేదు
- ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకంగా సిబ్బంది లేరు
- పరిశీలించకుండానే మేడిగడ్డపై సర్టిఫికెట్ ఎలా ఇస్తారు
- ఇరిగేషన్ ఇంజినీర్లపై కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం
- ఒకేరోజు 130కిపైగా ప్రశ్నలు

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ మళ్లీ మొదలైంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్, క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ అజయ్కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిపై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. ఓపెన్ కోర్టు లో వాడి వేడిగా విచారణ సాగింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. కమిషన్ ముందు సదరు ఇంజినీర్లు కీలక అంశాలు వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా క్వాలిటీ చెక్ చేయకుండా అఫిడవిట్ ఎలా ఇస్తారు అంటూ కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు ఎన్ని సార్లు మేడిగడ్డ, అన్నారం విజిట్ చేశారో చెప్పాలని, అదే సమయంలో సుందిళ్లను ఎందుకు పరిశీలించలేదంటూ కమిషన్ ప్రశ్నించింది. అయితే, తాము మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను ప్రమాదం జరగకముందు విజిట్ చేశానంటూ క్వాలిటీ కంట్రోల్ సీఈ సమాధానమిచ్చారు.

## నిబంధనలు ఏమైనా పాటించారు..?


కాళేశ్వరం కమిషన్ ఓపెన్ కోర్టు విచారణలో బుధవారం మధ్యాహ్నం తర్వాత క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ కమిషన్ ఎదుట హాజరయ్యారు. అజయ్ కుమార్ పై కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. క్వాలిటీ కంట్రోల్ సిఇ స్థాయిలో ఉండి రికార్డ్స్ చెక్ చేయకుండా అఫిడవిట్ ఎలా సబ్మిట్ చేస్తారని ప్రశ్నించింది. క్వాలిటీ కంట్రోల్ పని ఏంటి? పరిధి ఏంటి? ఇప్పటివరకు ఏం పని చేశారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను ఎన్నిసార్లు విజిట్ చేశారని అడిగింది. దీనికి ఈ



రెండు బ్యారేజీలను ప్రమాదం జరగక ముందు పరిశీలించానని తెలిపారు. సుందిళ్లను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించింది. మొదటి సారి ఫ్లడ్స్ వచ్చిన తర్వాత మూడు బ్యారేజీలను క్వాలిటీ కంట్రోల్ సీఈగా విజిట్ చేశారా..? అని కమిషన్ ప్రశ్నించింది. గ్రౌండ్ లో సమస్యలు ఉన్నాయని రిపోర్టులు రావడంతో విజిట్ చేయలేదని అజయ్ కుమార్ వివరణ ఇచ్చారు.

## ఈఎన్సీకి 130 ప్రశ్నలు

అంతకు ముందు ఉదయం విచారణకు హాజరైన ఈఎన్సీ నాగేందర్ పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపిస్తూనే ఆగ్రహం వ్యక్తం చేసింది. దాదాపు మూడు గంటలపాటు ఆయనను ప్రశ్నించింది. దాదాపు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. ఆయన నిబంధనలు పాటించలేదని తెలిపారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పడంతో.. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని, పరిమితికి మించి బ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది.



## చేయలేదు.. పాటించలేదు..!

ఈ క్రమంలోనే రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ పదేపదే ప్రశ్నించింది. దీంతో మెయింటెనెన్స్ లేదని ఒప్పుకున్నారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఇచ్చిన రిపోర్ట్స్ పై ఎలాంటి యాక్షన్ రామగుండం ఈఎన్‌సీ తీసుకోలేదన్నారు. ఓ అండ్ ఎం ఇన్స్పెక్షన్ రిపోర్టును కమిషన్‌కు ఈఎన్‌సీ నాగేందర్ సబ్మిట్ చేశారు. సీడబ్ల్యూసీ మాన్యువల్ నిబంధనలు ఫాలో చేశారని కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఫాలో చేయలేదని నాగేందర్ సమాధానం ఇచ్చారు. ''IS CODE పాటించారా?'' అని అడుగగా.. లేదని ఆన్సర్ ఇచ్చారు. డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించారని అధికారులను కాళేశ్వరం కమిషన్ అడిగింది. నిర్మాణ సంస్థలు అగ్రిమెంట్ ఆపరేషన్స్ ప్రోటోకాల్ డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఫాలో అయ్యారా అన్న ప్రశ్నకు కాలేదని నాగేందర్ సమాధానం చెప్పారు. వెథర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు. మూడు బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. 2019 నుంచి మూడు బ్యారేజీలలో పరిమితి నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ ముందు నాగేందర్ వెల్లడించారు. ప్రమాదం జరిగే ముందు ఓ అండ్ ఎం పరిశీలన చేశారా అని.. బ్యారేజీలలో నీళ్లను నిలువ చేయాలని ఎవరు? ఆదేశించారంటూ కమిషన్ అడిగిన క్వశ్చన్‌కు... రామగుండం ఈఎన్సీకి మౌకిక ఆదేశాలు ఉన్నాయి అన్నట్లుగా కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పుకొచ్చారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com